ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

బుధవారం 16, ఆగస్టు 20230000

# ఆర్యవైశ్యుల అమావాస్య అన్నదానం

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 16: అంబర్ పేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రేమ్ నగర్ లో ఇయ్యాల అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబర్ పేట ఇన్ స్పెక్టర్ డి. అశోక్ హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు గడ్డం లక్ష్మణ్ గౌడ్ , గడ్డం శ్రీధర్ గౌడ్, సంఘం అధ్యక్షులు జిల్లా రవీందర్ , ప్రధాన కార్యదర్శి కూన అంజయ్య, కోశాధికారి ఆకుల రమేష్, ఉపాధ్యక్షులు తిరుపతి గుప్తా, జిల్లా హరిబాబు, వెంకటేష్ గుప్తా, నీతి శ్రీనివాస్, శరణ్య, వెంకటేష్, రమేష్, సంతోష్ , వై సందీప్ గౌడ్ , బొజరాజు తదితరులు ఉన్నారుఅన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అంబర్పేట ఇన్ స్పెక్టర్ డి. అశోక్.



# బీఆర్ఎస్ లోకి నాయిబ్రాహ్మణులు

### పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 16: అంబర్ పేట నియోజకవర్గం లో పలు పార్టీల నుంచి కీలక నేతల చేరికల తో పాటు కుల సంఘాల చేరికలు భారీగా కొనసాగుతున్నాయి . తాజాగా బాగ్ అంబర్ పేట బరత్ నగర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు.. వీరిని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ.. ఓ వైపు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరోవైపు అంబర్ పేట నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ముఖ్యంగా పలు పార్టీల నాయకులతో పాటు పలు సంఘాల నాయకులు బీఆర్ఎస్ లో పెద్ద ఎత్తున చేరుతున్నారన్నారు. అప్పటి పాలకుల నిర్లక్ష్యం వల్ల గత 15 ఏండ్లుగా అభివృద్ధికి నోచుకోని నియోజకవర్గం కేవలం దాదాపు నాలుగున్నర ఏండ్ల వ్యవధిలో అన్ని రంగాల్లో అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. పార్టీలో కష్టపడే ప్రతి నాయకుడికి తగిన ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే కాలేరు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ చంద్ర మోహన్, నాయకులు మోర శ్రీరాములు, మధుసూదన్, పులిజాల గెల్వయ్య, ఎర్రబోలు నర్సింహా రెడ్డి తదితరులు ఉన్నారు.



# పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

### అధికారులు రివ్యూ మీటింగ్ లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 16: నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆదేశించారు. ఇయ్యాల గోల్నాక క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన ఎమ్మెల్యే ప్రస్తుతం జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతని అడిగి తెలుసుకున్నారు. నియోజక వర్గంలో జరుతున్న సీసీ రోడ్లు, వాటర్ వర్క్స్ పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో డీఈ ప్రవీణ్ కుమార్, ఏఈలు రోహిత్, మనీషా , పలువురు అధికారులు పాల్గొన్నారు. అధికారుల రివ్యూమీటింగ్ లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్.



# శ్రీరమణ చౌరస్తా టు అలీకేఫ్..

### సుందరీకరణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 16: అంబర్ పేట శ్రీ రామణ చౌరస్తా నుంచి అలీకేఫ్ చౌరస్తా వరకు జరుగుతున్న సుందరీకరణ పనులను ఇయ్యాల ఎమ్మెల్యే కా లేరు వెంకటేశ్ అధికారులతో కలసి పరిశీలించారు. పనులను వేగం వంతం చేయాలని ఆదేశించారు.

సీపీ ఎల్ రహదారి సుందరీకరణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలేరు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 16: పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను అందజేశారు. ఇయ్యాల బుధవారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు ప్రాంతాలకు చెందిన 9 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరు అయిన దాదాపు 3 లక్షల రూపాయల విలువైన చెక్కులను అందచేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చి అండగా నిలవడమే కాకుండా, వారి వైద్యానికి అయిన ఖర్చులను కూడా భరిస్తూ సొంత కుటుంబ సభ్యుడిలా తోడుగా ఉన్నారని తెలిపారు.



# దేశ భక్తిని పెంపొందించుకోవడానికి కళలు దోహదం

### ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. కృష్ణమోహన్



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 16: దేశ భక్తిని పెంపొందించుకోవడానికి కళలు దోహదపడతాయని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. కృష్ణమోహన్ అన్నారు. సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టిస్ కృష్ణమోహన్ పాల్గొని ప్రసంగించారు. తెలుగు సంస్కృతిలో కళలు అధిక ప్రాధాన్యతను సంతరించుకున్నాయని పేర్కొన్నారు. కొంత మంది కళాకారులకు గుర్తింపు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారులు ఎంతో అద్భుతంగా తమ ప్రదర్శనలు ప్రదర్శించి దేశభక్తిని పెంపొందించారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రామలింగేశ్వర రావు మాట్లాడుతూ.. సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీ విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్స హించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. ఎస్ఇవిఎఫ్ ఫౌండర్ డాక్టర్ ఈద శ్యాముల్ రెడ్డి, సంస్థ అధ్యక్షురాలు దేవసేన పాల్గొన్నారు. నృత్య గురువులు సభకు ముందు రేణుక ప్రభాకర్, మిథాలి రాజ్ శిష్య బృందాలు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జ్యోతి ప్రజల చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జస్టిస్ బి. కృష్ణ మోహన్, జస్టిస్ రామలింగేశ్వర రావు.

# బీసీ బంధును అన్ని కులాలకు వర్తింప జేయాలి: బీజేపీ

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 16: అంబర్ పేట నియోజకవర్గ బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో బీసీ బంధును అన్ని కులాలకు వర్తింప జేయాలి డిమాండ్ చేస్తూ ఇయ్యాల అంబర్ పేట అలీకేఫ్ చౌరస్తా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించార్ను. జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు సి.వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలే భాస్కర్ హాజరై.. బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీల పట్ల చేస్తున్న అన్యాయాన్ని అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్. ఎం గౌతమ్ రావు , మాజీ అధ్యక్షులు బి. వెంకట రెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చిని రమేష్, ఉపాధ్యక్షులు పత్తి అనిల్ కుమార్, కార్యదర్శి ఎంబి కిషోర్ కుమార్, నియోజకవర్గ కన్వీనర్ ఎస్ వెంకట స్వామి గౌడ్ , కృష్ణ గౌడ్, వనం రమేష్, కన్నె రమేష్ యాదవ్, కార్పొరేటర్ బి పద్మ, వై. అమృత , కన్నె ఉమా రమేష్ , కన్వీనర్ శ్యామ్ రాజ్, ఓబీసీ మోర్చా డివిజన్ అధ్యక్షులు యాదగిరి, ఈశ్వర్, రవీందర్, అయోధ్య రాములు, బాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..



# శ్రీ సాయి శాంతి సహాయ సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 16: శ్రీ సాయి శాంతి సహాయ సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం కార్యక్రమం శ్రీ దుర్గా పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో సాయి సంస్థ ఫౌండర్ డాక్టర్ ఎర్రం పూర్ణశాంతి గుప్త పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరంతరం అన్నదాన సేవ చేయడం పూర్వ జన్మ సుకృతమని తెలిపారు. కార్యక్రమంలో అన్నప్రసాద దాతలుమురళీ, పద్మావతి, దేవిక, వంగవీటి వెంకటేశ్వర రావు , శ్రీదేవి, ఉదయ రాణి, భాస్కర్ గుప్తా, గుడిపాటి నాగేందర్, కేశవ్ కుమార్, శ్రీనివాస్, బండా శ్రీనివాస్ రెడ్డి,నాగరాణి, నీరజ,మురళి, వెంకటేశ్వర్లు, ఝాన్సీ రాణి పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రం పూర్ణ శాంతి గుప్తా



# ఘనంగా స్వరమాధురి వార్షికోత్సవ వేడుకలు

### గాయకులతో దర్శకుడు రేలంగి నరసింహా రావు



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 16: స్వరమాధురి సాంస్కృతిక సేవా సంస్థ 7వ వార్షికోత్సవం సందర్భంగా 'పాడవోయి భారతీయుడా ' పేరిట సినీ సంగీత విభావరి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభలోని కళా లలిత కళావేదికలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వర మాధురి సాంస్కృతిక సేవా సంస్థ గత ఏడు సంవత్సరాలుగా విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ ఔత్సాహిక గాయనీ, గాయకులను ప్రోత్సహించడం అభినందనీయమ న్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. సభకు ముందు ప్రముఖ గాయనీ సాయి పావని నిర్వహణలో గాయని గాయకులు పవన్, బైరి శ్రీనివాస్, వేణు, శోభన్, ఇంద్రాణి, అరుణ, శ్రీలక్ష్మి పద్మావతి, పద్మ ఆలపించిన సినీ గీతాలు అలరించాయి. వంశీ సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వంశీ రామరాజు సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఆకృతి బిల్డింగ్ కన్స్ట్రక్షన్, డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ కే. గిరి, మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు సిహెచ్ శంకరయ్య పాల్గొన్నారు. అనంతరం ప్రభాకర్ శాస్త్రిని ఘనంగా సన్మానించారు.

# చలో హైదరాబాద్" పోస్టర్ ను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 16: ఆగస్టు 20వ తేదీన నిర్వహించనున్న ఉద్యమకారుల 'చలో హైదరాబాద్' పోస్టర్ ను కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం కృషి చేస్తానన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమ లక్ష్యాలు నెరవేరడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం కోసం కొట్లాడిన ఉద్యమకారుల కోసం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధనే ద్యేయంగా అనేక మంది ఉద్యమకారులు దాదాపు 1200 మంది వరకు ఆత్మ బలిదానాలు చేసుకున్నారని తమ భవిష్యత్తు కుటుంబాల గురించి ఆలోచించకుండా ఉద్యమం చేసిన వారికి గుర్తింపు లేకుండా ఆత్మ గౌరవం లేకుండా జీవనోపాధి కరువై జీవిస్తున్నారని తెలిపారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ప్రకటించాలని ,ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేసి నామినేటెడ్ పదవులలో ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఉద్యమకారులకు పెన్షన్ ఉచిత బస్సు ట్రైన్ పాసులను , ఇంటి స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పరీదుల శ్రీనివాస్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి పి . సురేందర్ రెడ్డి , వీరాస్వామి, నరేందర్ గౌడ్ , విష్ణువర్ధన్, మహేశ్వర్ రెడ్డి ,ఆంజనేయులు పాల్గొన్నారు.




ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
జనరల్ న్యూస్ బుధవారం 16, ఆగస్టు 2023


## నేను ఎమ్మెల్యే అయినప్పుడు కేటీఆర్ బాత్ రూంలు కడుగుతున్నడు: కోమటి రెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, భువనగిరి, ఆగస్టు 16: తెలంగాణ కేబినెట్ లో ఎక్కువ మంది ఓసీలే ఉంటే సామాజిక తెలంగాణ ఎప్పుడు వస్తుందని సీఎం కేసీఆర్ ను కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. తాను మొదటి సారి ఎమ్మెల్యే అయిన సమయంలో మంత్రి కేటీఆర్ అమెరికాలో బాత్ రూంలు కడుగుతున్నారని ఎద్దేవా చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన..రాష్ట్రంలో ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలో రెండు సీట్లు ఖచ్చితంగా బీసీలకు ఇవ్వాలని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చెప్పారని పేర్కొన్నారు. బలహీన వర్గాల ప్రజలను అవమానిస్తే ఖబడ్దార్ కేసీఆర్ అని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న కాంట్రాక్టర్లు, రియల్టర్లు పార్టీ నుంచి వెళ్లిపోండని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.కేసీఆర్ చేసింది రుణమాఫీ కాదు వడ్డీ మాఫీ మాత్రమేనని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. వర్షాల వల్ల పంటలు నష్టపోతే కనీసం నష్టపరిహారం కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి పదవి ఏమీ అవసరం లేదని..బతుకు తెలంగాణ కావాలని వ్యాఖ్యానించారు. తనకు వ్యాపారాలు లేవని... గుట్టలు, కొండలు అమ్ముకొనని చెప్పారు. గుత్తా సుఖేందర్ రెడ్డి వియ్యంకుడికి కేసీఆర్ గందమల్ల రిజర్వాయర్ పనులు అప్పగించారని ఆరోపించారు. ఔటర్ రింగ్ రోడ్డును కాంట్రాక్టర్లకు అప్పగించి ఆ డబ్బులతో రుణమాఫీ చేశారని విమర్శించారు.



## స్టూడెంట్స్ సూసైడ్స్ కు బ్రేక్.. కేంద్ర విద్యాశాఖ కీలక నిర్ణయం.. 'కౌన్సెలింగ్ తర్వాతే క్లాసులు'



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 16: ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల బలవన్మరణాలను కట్టడిచేసేందుకు కేంద్ర విద్యాశాఖ చర్యలకు పూనుకుంది. ఇంజనీరింగ్, మెడికల్.. ఇతర ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల మానసిక ఒత్తిడిపై ప్రత్యేక దృష్టి పెట్టనుంది. అందులో భాగంగా కాలేజీలకు కొత్తగా వెళ్లే విద్యార్థులకు అక్కడి విద్యా విధానం, వాతావరణం, ఎదురయ్యే సమస్యలు, వాటిని అధిగమించే విధానంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ పేర్కొంది. ఈ మేరకు దేశంలోని అన్ని ఐఐటీలు, ఎన్ఐటీలు, ఐఐఎంలు, కేంద్రీయ యూనివర్సిటీలు, ఐఐఎస్ఈఆర్, ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (ఎయిమ్స్)లను ఆదేశించింది.ఆయా సంస్థల్లో 2018 నుంచి 2022 వరకు జరిగిన విద్యార్థుల ఆత్మహత్యలు, అందుకు దారి తీసిన కారణాలపై కేంద్రం అధ్యయనం చేసిన సంగతి తెలిసిందే. గత ఐదేళ్లలో ఐఐటీల్లో 32 మంది విద్యార్థులు, ఎన్ఐటీల్లో 21 మంది విద్యార్థులు, సెంట్రల్ వర్సిటీల్లో 20 మంది విద్యార్థులు, ఎయిమ్స్ సంస్థల్లో 11 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. జాతీయ స్థాయిలో పోటీని తట్టుకుని సీట్లు తెచ్చుకున్న విద్యార్థులు.. తీరా సీట్లు పొందిన తర్వాత అక్కడ చదువుల్లో మానసిక ఒత్తిడి ఇతర కారణాల రిత్యా డిప్రెషన్‌లోకి వెళ్లి దారుణ నిర్ణయాలు తీసుకుంటున్నారు.ప్రతీ రాష్ట్రంలోనూ ఇంటర్మీడియెట్ వరకు బట్టీ విధానంలోనే విద్యాబోధన సాగుతోందని నిపుణులు అంటున్నారు. జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్డ్, నీట్ కోసం కోచింగ్ కేంద్రాలు కూడా తమదైన విధానంలో బట్టీ పద్ధతిలోనే బోధన చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఇంజనీరింగ్‌లో చేరిన తర్వాత ఇదే పద్ధతి అక్కడ ఉండకపోవడం సమస్యకు మూలకారణంగా చెబుతున్నారు. గణితం, ఫిజిక్స్ ప్రామాణికంగా ఉండే సబ్జెక్టుల్లోనే విద్యార్థులు వెనుకబడుతున్నారు. ఇక బట్టీ విధానంలో వచ్చిన విద్యార్థులు ఈ సబ్జెక్టుల్లో గందరగోళానికి గురవుతున్నారు.

## ప్రజా సమస్యలు పట్టని రేవంత్‌ను నిలదీయాలి : మంత్రి మల్లన్న



ఇయ్యాల్టి న్యూస్, శామీర్ పేట, ఆగస్టు 16: ప్రజలను నమ్మించి, మోసగించి ఎంపీగా గెలిచిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి ప్రజా సమస్యలు పట్టవని , అటువంటి వ్యక్తి ఓట్ల కోసం వస్తే నిలదీయాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డితో పాటు మరికొందరు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి మాట్లాడుతూ పనిచేసినోడికే ఓటు అడిగే హక్కు ఉందని ఇచ్చిన మాటను ఎప్పటికప్పుడు నిలబెట్టుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ) కే ఆ హక్కు ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానిదే హాట్రిక్ విజయం అన్నారు. గోడల మీద పేర్లు కాదు ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకునే వారే నిజమైన లీడర్ అని పేర్కొన్నారు. మూడు పంటలకు నీళ్లిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ అంటుంటే రేవంత్ 3 గంటల కరెంటు సరిపోతుందని అంటున్నాడని ఎద్దేవా చేశారు.తొమ్మిది సంవత్సరాల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఉండి ప్రజలకు ఏమి చేసిందని ప్రశ్నించారు. సాగునీరుకు కరెంటు ఉండేది కాదని, తాగునీళ్ల కోసం కిలో మీటర్ల దూరం బిందెలతో ఆడపడుచులు వెళ్లేవారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఊకదంపుడు ఉపన్యాసాలు పక్కన బెట్టి ప్రజాక్షేత్రంలో వచ్చి దమ్ముచూపించాలని సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో మరిచిపోయి కూడా బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటు వేయవద్దని కోరారు. ఆ పార్టీలకు ఓటేస్తే తెలంగాణ పరిస్థితి అధోగతి అవుతుందని వెల్లడించారు.

# సీఎం కేసీఆర్ మెదక్ టూర్ వాయిదా...



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 16: తెలంగాణ సీఎం కేసీఆర్ మెదక్ టూర్ వాయిదా పడింది. భారీ వర్షాల కారణంగా టూర్ వాయిదా వేస్తున్నట్టుగా సీఎంఓ ఒక ప్రకటనలో తెలిపింది. వాస్తవానికి 2023 ఆగస్టు 19 న కేసీఆర్ మెదక్ జిల్లాలో పర్యటించాల్సి ఉంది. అక్కడ బీఆర్ఎస్ ఆఫీస్ తో పాటు, జిల్లా కలెక్టర్ ఆఫీస్ ప్రారంభించాల్సి ఉంది. భారీ వర్షాల కారణంగా దానిని ఆగస్టు 23కు వాయిదా వేశారు. ఈ నెల 19 రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో సీఎం కేసీఆర్ టూర్ వాయిదా పడింది.


## చంద్రయాన్-3 లో కీలక ఘట్టం.. చివరి కక్ష్యలోకి చేరిన స్పేస్ క్రాఫ్ట్

- ఇయ్యాల బుధవారం ఉదయం మరోమారు కక్ష్య తగ్గించిన ఇస్రో
- గురువారం ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి విడిపోనున్న ల్యాండర్
- ఈ నెల 23న చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండింగ్




ఇయ్యాల్టి న్యూస్, శ్రీహరికోట, ఆగస్టు 16: చంద్రుడిపై పరిశోధనల కోసం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన చంద్రయాన్-3 ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం బుధవారం నాడు పూర్తయింది. స్పేస్ క్రాఫ్ట్ కక్ష్య తగ్గింపు ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. దీంతో స్పేస్ క్రాఫ్ట్ కక్ష్య తగ్గింపు ప్రక్రియలన్నీ ముగిసాయని, చంద్రుడిపై తిరిగేందుకు ఇదే చివరి కక్ష్య అని పేర్కొన్నారు. ప్రస్తుతం చంద్రయాన్-3 స్పేస్ క్రాఫ్ట్ చంద్రుడి ఉపరితలానికి 153 కి.మీ. ఐ 163 కి.మీ. దూరంలో తిరుగుతోందని వివరించారు.గురువారం ఉదయం ప్రొపల్షన్ మాడ్యుల్ నుంచి ల్యాండర్ మాడ్యుల్ విడిపోయే ప్రాసెస్ చేపడతామని ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. ఇకపై ల్యాండర్ మాడ్యుల్ (ల్యాండర్, రోవర్) సొంతంగా చంద్రుడి చుట్టూ చక్కర్లు కొడుతూ క్రమంగా కిందకు దిగుతుందని పేర్కొన్నారు. అంతా సాఫీగా జరిగితే ఈ నెల 23న ల్యాండర్ చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టనుందని తెలిపారు.

## మరో 50 రోజుల్లో మెగాటోర్నీ.. తాజ్ మహల్ ముందు వరల్డ్ కప్ ట్రోఫీ



ఇయ్యాల్టి న్యూస్, స్పోర్ట్స్. ఆగస్టు 16: మరో 50 రోజుల్లో సొంత గడ్డపై వన్డే వరల్డ్ కప్ సమరం మొదలవ్వనుంది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 5న ప్రారంభం కానున్న వన్డే ప్రపంచకప్ కోసం అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ప్రమోషన్స్ షురూ చేసింది. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రపంచకప్ క్యాంపెయిన్ ఫిల్మ్‌ను విడుదల చేసిన ఐసీసీ తాజ్? మహల్ ముందు ఉన్న వరల్డ్ కప్ ఫోటోను తాజాగా పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. తాజ్? మహల్ ముందు ఉన్న ఈ ట్రోఫీ చూడడానికి ఫ్యాన్స్ ఎగబడుతున్నారు.వరల్డ్ టూర్‌లో భాగంగా ప్రస్తుతం ప్రపంచకప్ ట్రోఫీ భారత్‌లో ఉంది. జూన్ 27న భారత్‌లో మొదలైన ఈ ట్రోఫీ టూర్ అనేక దేశాలు తిరిగి ఇప్పుడు ఆగ్రాకు చేరుకుంది. ఇక టోర్నమెంట్‌లో పాల్గొనే అన్ని దేశాల్లో ఈ ట్రోఫీ సందర్శన ఉంటుండగా.. భారత్? పర్యటన అనంతరం ఈ ట్రోఫీ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, వెస్టిండీస్, పాకిస్థాన్, ఫ్రాన్స్ సహా 18 దేశాలను చుట్టనుంది. సెప్టెంబర్ 4న తిరిగి మళ్ళీ భారత్‌కు రానుంది.భారత్‌లో జరుగనున్న మెగాటోర్నీకి అక్టోబర్ 5న తెరలేవనుండగా.. నవంబర్ 19న జరుగనున్న ఫైనల్‌తో వరల్డ్‌కప్ ముగియనుంది. డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్, రన్నరప్ న్యూజిలాండ్ మధ్య జరుగనున్న తొలి పోరుకు ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ మైదానమైన అహ్మదాబాద్ వేదిక కానుంది.

# రేవంత్ రెడ్ బుక్‌పై ... పోలీసుల కేసులు.. !



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 16: బీఆర్ ఎస్ నేతలకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారు.. వారందరి పేర్లు రెడ్ బుక్ లో రాస్తున్నాం.. కాంగ్రెస్ రాగానే గుడ్డలిప్పదీస్తం. అసలు, మిత్తీతోని చెల్లిస్తం అని రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్‌లో చేసిన హెచ్చరికలపై పోలీసులు అధికారుల సంఘం నేతలు చెలరేగిపోతున్నారు. ఊరూవాడా ప్రతి పోలీస్ స్టేషన్లలోనూ ఫిర్యాదులు చేస్తున్నారు. తమ మనోభావాలను రేవంత్ రెడ్డి దెబ్బ తీశారని వారి అభియోగం. పోలీసుల మనోభావాలు దెబ్బతీసిన రేవంత్‌రెడ్డి.. వెంటనే క్షమాపణలు చెప్పాలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. క్ష మాపణలు చెప్పకపోవడంతో మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో రేవంత్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ నేతలు వంశీచంద్‌రెడ్డి, సంపత్‌కుమార్‌పై కేసులు నమోదయ్యాయి. ఏపీలోనే అనుకుంటే%ూ% తెలంగాణ పోలీసు సంఘాలు కూడా రాజకీయంగా యాక్టివ్ అయ్యాయి. పొలిటికల్ వ్యాఖ్యలు చేస్తున్నాయి. 'రెడ్ డైరీ' అంటే ఏమిటి? అదేమన్నా మీ సొంత రాజ్యాంగమా? .. పోలీసు వ్యవస్థ ప్రభుత్వంలో అంతర్భాగమని, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శాంతి భద్రతలను కాపాడతామని చెబుతున్నారు. బీఆర్ఎస్ తో కలిసి పోలీసులు పని చేస్తున్నారన్నదానికి వారు టీ పీసీసీ అధ్యక్షునిపై పెడుతున్న కేసులే సాక్ష్యమని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. రేవంత్ రెడ్డి అందరు పోలీసుల్ని అనలేదని.. బీఆర్ఎస్‌తో కలిసి కాంగ్రెస్ నేతలపై కుట్రలు చేస్తున్న వారిని మాత్రమే అంటున్నామని చెబుతున్నారు. మొత్తంగా పోలీసులు వర్సెస్ రేవంత్ అన్నట్లుగా తెలంగాణ రాజకీయం మారిపోయింది.

## కానిస్టేబుల్ అభ్యర్థుల అరెస్ట్‌ల పర్వం.. జీఓ 46 రద్దు చేయాలని డిమాండ్




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 16: ఎల్బీనగర్ నియోజకవర్గంలో కానిస్టేబుల్ అభ్యర్థుల అరెస్ట్ లు కొనసాగుతున్నాయి. ఛలో ప్రగతిభవన్ పిలుపుతో ఎక్కడికక్కడ అరెస్ట్ చేస్తున్నారు పోలీసులు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో 200 మంది పోలీసులతో మెట్రో రైల్వేస్టేషన్, బస్టాండ్, ఫ్లై ఓవర్లు, షాపింగ్ మాల్స్ వద్ద సివిల్ డ్రెస్ లలో ఉండి అరెస్ట్ చేశారు పోలీసులు. సిటీ మొత్తం 200మందికి పైగా కానిస్టేబుల్ అభ్యర్థుల అరెస్ట్ అయ్యారు. మొబైల్ చెక్ చేసి.. జీఓ 46కు వాట్సాప్ గ్రూప్ కానీ ఏదైనా మెసేజ్ ఉంటే చాలు ఎక్కడికక్కడే అరెస్ట్ చేస్తున్నారు. తమను టెర్రరిస్టులు, నక్సలైట్స్ మాదిరిగా పోలీసులు వ్యవహరిస్తూ అరెస్ట్ చేస్తున్నారని కానిస్టేబుల్ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. 130మార్కులు సాధించిన మెరిట్ స్టూడెంట్స్ కూడా ఉద్యోగం రాని పరిస్థితి నెలకొందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీఓ 46ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాల్లో ఉండే ఎమ్మెల్యేలు తమకు జరుగుతున్న అన్యాయంపై ఎందుకు ప్రశ్నించడం లేదని అడిగారు. సీఎం కేసీఆర్ కు హైదరాబాద్ పై ఉన్న ప్రేమ జిల్లాలపై లేదని, ఒక హైదరాబాద్ ఓట్లతోనే సీఎం అయ్యారా..? అని ప్రశ్నించారు.


## చేతివృత్తుల వారికి విశ్వకర్మ పథకం: కేంద్ర కేబినెట్ ఆమోదం

- పీఎం విశ్వకర్మ స్కీమ్ ద్వారా రూ.2 లక్షల వరకు రుణ సౌకర్యం
- విశ్వకర్మ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 17న పథకం ప్రారంభం
- కాలుష్య నివారణ కోసం పీఎం ఈ-బస్ సేవ పథకం



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 16: ఆగస్ట్ 15న ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట నుండి విశ్వకర్మ పథకాన్ని ప్రకటించగా.. నేడు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద చేతివృత్తుల వారికి రాయితీపై రుణాలు ఇస్తారు. బుధవారం కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. అనంతరం కేంద్రమంత్రులు అనురాగ్ ఠాకూర్, అశ్వినీ వైష్ణవ్‌లు కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. పీఎం విశ్వకర్మ పథకం కింద చేతివృత్తుల వారికి రూ.2 లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తామన్నారు. గరిష్ఠంగా 5 శాతం వడ్డీతో ఈ రుణాలు పొందవచ్చు. ఇందుకు రూ.13 వేల కోట్లను కేంద్రం వెచ్చించనుందన్నారు. దీంతో 30 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది.చేతివృత్తుల వారికి రోజుకు రూ.500 ఉపకారవేతనంతో మెరుగైన శిక్షణ ఇస్తామని, శిక్షణ తర్వాత పరికరాల కొనుగోలు కోసం రూ.15వేల కోట్ల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఆ తర్వాత రాయితీతో తొలుత రూ.1 లక్ష రుణం వడ్డీపై ఇస్తామని, తొలి విడత సద్వినియోగం చేసుకుంటే రెండోవిడత ఇస్తామన్నారు. ఈ పథకంతో ఓబీసీ సామాజిక వర్గానికి చెందిన సంప్రదాయ కళాకారులు, చేనేతకారులు, స్వర్ణకారులు, వడ్రంగులు, రజకులు, క్షురకుల కుటుంబాలకు లబ్ధి చేకూరనుందని తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి ఈ పథకాన్ని ప్రారంభిస్తామన్నారు.

## పేపర్ లీకేజ్ కేసు.. సీబీఐ దర్యాప్తుపై హైకోర్టు విచారణ..



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 16: టీఎస్ పీఎస్?సీ లో సంచలనం సృష్టించిన పేపర్? లీకేజ్? ఘటనపై తెలంగాణ హైకోర్టు ఆగస్టు 16న విచారణ చేపట్టింది. కాంగ్రెస్? నేత బక్క జడ్సన్? లీకేజ్ ఘటన దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని హైకోర్టులో పిల్?వేశారు. దీనికి సంబంధించి పిల్ పై ఇవాళ విచారణకు స్వీకరించింది. టీఎస్?పీఎస్?సీతో పాటు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ 3 వారాలకు వాయిదా వేసింది.

## 66 ఏళ్ల ముసలాడితో 23 ఏళ్ల పోరగాడి లవ్‌స్టోరీ.. లవర్ కోసం న్యూయార్క్ నుంచి ..?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 16: ప్రేమ ఎప్పుడు, ఎలా పుడుతుంది అనేది ఎవరికీ తెలియదు.ప్రేమించటానికి ఎటువంటి మతపరమైన.. డబ్బు అనే భేదా అభిప్రాయాలు ఉండవు. ప్రేమకు వయసుతో పాటు లింగబేధం కూడా లేదని కొన్ని ఘటనలు చెబుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడో చోట వింత సంబంధాలు వెలుగు చూస్తూనే ఉంటాయి. తాజాగా ఒక కొత్త ప్రేమజంట యొక్క లవ్ స్టోరీ వెలుగులోకి వచ్చింది. 23 ఏళ్ల ఓ యువకుడు.. ఏకంగా 66 ఏళ్ల వృద్ధుడిని ప్రేమించాడు. అంతటితో ఆగకుండా పెళ్లి కూడా చేసుకున్నాడు. 6 ఏళ్ల క్రితమే వీరు ఒక్కటయ్యారు. ప్రస్తుతం ఈ వింత జంట సహజీవనం చేస్తోంది. 66 ఏళ్ల మైఖేల్‌ను మరియు 23 ఏళ్ల అరోన్ ఒక డేటింగ్ యాప్ ద్వారా కలిశారు. మైఖేల్ అంటే అరోన్?కు పిచ్చి ప్రేమట.



## లవర్ వదిలేశాడన్న పగ.. అతడి కొడుకును చంపేసింది..?




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 16: మూడేళ్ల పాటు సహజీవనం చేసిన ప్రియుడి .. తిరిగి తన భార్య, పిల్లల వద్దకు వెళ్లిపోయాడని పగతో రగిలిపోయింది. తమ పెళ్లికి అడ్డుగా ఉన్నాడని భావించి ప్రియుడి పదకొండేళ్ల కుమారుడ్ని గొంతుపిసికి చంపేసింది. అత్యంత దారుణమైన ఈ ఘటన పశ్చిమ ఢిల్లీలో ఇందర్‌పురిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నిందితురాలు పూజా కుమారి (24)కి జితేందర్ అనే వ్యక్తితో ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారితీసింది. అప్పటికే అతడికి వివాహమై.. ఓ కొడుకు ఉన్నాడు. 2019 నుంచి పూజా, జితేందర్ మూడేళ్ల పాటు సహజీవనం చేశారు. మూడేళ్ల అనంతరం జితేందర్ మళ్లీ తన కుటుంబం వద్దకు వెళ్లిపోయాడు.తనను వదిలేసి వెళ్లిపోవడంతో అతడిపై పగను పెంచుకున్న పూజా కుమారి.. జితేందర్ కోసం ఆరా తీసింది. ఆగస్టు 10న జితేందర్ ఎక్కడున్నాడో తనకు అడ్రస్ చెప్పాలని ఓ కామన్ ఫ్రెండ్‌కు ఫోన్ చేసి అడిగింది. అతడు ఇందర్‌పురిలో ఉంటున్నట్టు చెప్పడంతో చివరకు జితేందర్ ఇంటికి వెళ్లింది. ఆ సమయంలో జితేందర్ కుమారుడు దివ్యాన్ష్ (11) మాత్రమే ఉన్నాడు. తలుపు తెరిచి ఉండగా.. దివ్యాన్ష్ నిద్రపోతున్నాడు. ఇదే అదునుగా భావించిన పూజా.. నిద్రపోతున్న చిన్నారిని గొంతునులిమి హత్య చేసింది. అనంతరం బెడ్‌కు ఉన్న బాక్సులో ప్యాక్ చేసిన బట్టలు తీసిన మృతదేహాన్ని దాని లోపల దాచిపెట్టింది.కొద్ది సేపటి తర్వాత ఇంటికొచ్చిన జితేందర్ భార్య తన కుమారుడు కనిపించకపోవడంతో ఆందోళనకు గురయ్యింది. బెడ్ సమీపంలో బట్టలు చిందరవందరగా పడి ఉండటంతో అనుమానంతో తెరిచి చూడగా కొడుకు విగతజీవిగా కనిపించాడు. దీంతో జితేందర్ దంపతులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. సమీపంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించగా ఓ మహిళ వారి ఇంటికి వచ్చినట్టు గుర్తించారు. అయితే, ఆమె ఎక్కడుందనేది మాత్రం తెలుసుకోవడం పోలీసులకు కష్టంగా మారింది.చాలా రోజుల నుంచి ఆమె తన తల్లిదండ్రుల వద్ద ఉండకపోవటంతో నిందితురాలి ఆచూకీ కోసం మూడు రోజులు గాలించారు. ఇందర్‌పురి, దాని పొరుగున ఉన్న నజాఫ్‌గఢ్ –నాంగ్లోయ్ రహదారిలోని రంహెూలా, నిహాల్ విహార్, రిషాల్ గార్డెన్‌లోని దాదాపు 300 సీసీటీవీ కెమెరాల ఫుటేజీని ట్రాక్ చేయడం ప్రారంభించారు. చివరకు ఆమె అదే ప్రాంతంలో ఉన్నట్టు నిర్ధారణకు వచ్చి.. ఎప్పటికప్పుడు పూజా తన స్థావరం మార్చేసింది. మూడు రోజులు తప్పించుకుని తిరిగినా.. చివరకు మంగళవారం ఆమెను పట్టుకోగలిగారు. ఆమెపై హత్య సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదుచేసి, నిందితురాలిని కోర్టులో హాజరుపరిచారు.

## ప్రధానిగా కాదు.. హిందువుగా వచ్చా .. రామ కథ కార్యక్రమంలో రిషి సునాక్



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 16: హిందూ విశ్వాసమే జీవితంలోని ప్రతి అంశంలో తనకు మార్గదర్శకం చేస్తుందని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ అన్నారు. భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్రిటన్ కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ లోని జీసస్ కళాశాలలో ఆధ్యాత్మిక వేత్త మొరారి బాపు ఆధ్వర్యంలో కొనసాగుతున్న రామ కథ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా రిషి సునాక్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి హాజరు కావడం చాలా సంతోషంగా, గౌరవంగా ఉందన్నారు.'ఈ కార్యక్రమానికి రావడం నిజంగా నాకెంతో గౌరవంగా, చాలా ఆనందంగా ఉంది. ఇక్కడికి నేను ప్రధానిగా రాలేదు. ఒక హిందువుగా వచ్చాను. విశ్వాసం అనేది నా దృష్టిలో వ్యక్తిగతం. ఇది నా జీవితంలోని ప్రతి అంశంలో నాకు మార్గదర్శకం చేస్తుంది. ప్రధాని పదవి అనేది గొప్ప గౌరవం. కానీ, అది అంత తేలికైన పని కాదు. చాలా కష్టమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఆ సమయంలో మన విశ్వాసమే మనకు ధైర్యాన్ని, బలాన్ని ఇస్తుంది' అంటూ చెప్పుకొచ్చారు.ఇక, ప్రవచనం వేదికపై ఏర్పాటు చేసిన హనుమంతుడి పోస్టర్‌ను ప్రస్తావించిన రిషి సునాక్.. తన అధికారిక కార్యాలయంలోని టేబుల్‌పై కూడా బంగారు గణేశుడి విగ్రహం ఉందని పేర్కొన్నారు. 'నా కార్యాలయంలో బంగారు వినాయకుడి విగ్రహం ఉంటుంది. ఏ పని చేసే ముందైనా వాటి గురించి తెలుసుకొని జాగ్రత్తగా పరిశీలించాలని ఆ విగ్రహం నాకు సూచిస్తుంటుంది. చిన్నతనంలో నేను తరచూ సౌతాంప్టన్‌లోని గుడికి వెళ్లి వస్తుండేవాడిని. స్థానిక మందిరంలో నాకు ఎన్నో జ్ఞాపకాలున్నాయి. నా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పూజలు, హెూమాలు చేసేవారు. అనంతరం నా సోదరులు, సోదరీమణులతో కలిసి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేసేవాడిని' అని రిషి సునాక్ వివరించారు.

## చిరుతపై బబూన్ కోతుల అటాక్.. రోడ్డుపై ట్రాఫిక్ జామ్..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 16: యూట్యూబ్ ఛానల్ లేటెస్ట్ సైటింగ్స్‌లో పోస్టు చేసిన ఓ వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఓ చిరుతపులిని బబూన్ కోతులు అటాక్ చేసిన తీరు హైలెట్‌గా ఉంది. దాదాపు 50 కోతుల వరకు ఆ చిరుతకు చుక్కలు చూపించాయి. ఈ ఘటన దక్షిణాఫ్రికాలో జరిగింది. రిక్కీ దా ఫోనెస్కా షేర్ చేసిన ఆ వీడియోలో.. తొలుత రోడ్డుపై వేటకు వెళ్తున్న ఓ చిరుతను చూపించారు. ఆ తర్వాత బబూన్ కోతుల గ్యాంగ్ కూడా కనిపిస్తోంది. వాహనాల మధ్య నుంచి బబూన్ కోతులు నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో.. వెనుక నుంచి వచ్చిన ఓ చిరుత సడెన్‌గా వాటిపై దాడి చేసింది. ఆ సమయంలో ముందు పరుగెత్తేందుకు ప్రయత్నించిన బబూన్లు.. ఆ తర్వాత వెంటనే చిరుతపై తిరుగబడ్డాయి. పెద్ద పెద్ద బబూన్లు వచ్చి ఒక్కసారిగా చిరుతను కిందపడేశాయి. బబూన్ కోతులతో పోరాడిన చిరుత చివరకు చేతులు ఎత్తేసింది. బబూన్ కోతల దాడి నుంచి ఆ చిరుత ప్పించుకున్నది. ఈ ఘటనకు చెందిన వీడియో వైరల్ గా మారింది..

## జీ బర్ తాగిండ్రు...ఈఫిల్ టవర్ పైకెక్కి నిద్రపోయిండ్రు... సీన్ కట్ చేస్తే




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 16: పీకల్దాకా తాగిన ఇద్దరు పర్యాటకులు . ప్రపంచ ప్రఖ్యాత ఈఫిల్ టవర్‌లోని అత్యంత ఎత్తైన ప్రదేశానికి చేరుకుని ఒక రాత్రంతా అక్కడే నిద్రపోయారు. అనుమతి లేని ప్రదేశంలో టూరిస్ట్‌లు నిద్రపోయినట్టు ఉదయాన్నే భద్రతా సిబ్బంది గమనించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన ఆగస్టు 13 రాత్రి చోటుచేసుకుంది. అమెరికాకు చెందిన ఇద్దరు పర్యాటకులు ఆగస్టు 13న రాత్రి 10.40 గంటలకు టిక్కెట్లు కొని ఈఫిల్ టవర్ ఎక్కారు. సందర్శన సమయం ముగియడంతో పర్యాటకులను భద్రతా సిబ్బంది కిందికి దింపివేశారు. అయితే ఈ ఇద్దరూ మాత్రం భద్రతా సిబ్బందిని ఏమార్చి అనుమతి లేని ఎత్తైన రెండు మూడు లెవెల్స్ మధ్య ప్రాంతానికి చేరుకొన్నారు.అప్పటికే తప్పతాగడంతో మద్యం మత్తుతో కిందికి దిగలేక అక్కడే రాత్రంతా హాయిగా నిద్రపోయారు. మర్నాడు ఉదయం భద్రతా సిబ్బంది గస్తీ సమయంలో అనుమతిలేని ప్రాంతంలో టూరిస్ట్‌లు నిద్రపోతున్న దృశ్యాన్ని చూసి షాకయ్యారు. దీంతో వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. అప్రమత్తమైన అధికారులు వెంటనే ఫైర్‌ఫైటర్లు, రెస్క్యూ సిబ్బందితో సహాయక చర్యలు చేపట్టారు. ఎత్తైన ప్రాంతం నుంచి జాగ్రత్తగా కిందికి దింపినట్టు ఈఫిల్ టవర్ ఆపరేట్ సంస్థ సెటె పేర్కొంది.అనంతరం వీరిని పారిస్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇద్దరిపై క్రిమినల్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ నిర్వాకంతో సోమవారం ఉదయం గంట ఆలస్యంగా పర్యాటకులను టవర్‌పైకి అనుమతిచ్చారు. ఈఫిల్ టవర్‌ను కూల్చివేయడానికి బాంబు అమర్చామంటూ బెదిరింపు కాల్స్ వచ్చిన మర్నాడే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. ఓ ఆగంతకుడు ఫోన్ చేసి ఈఫిల్ టవర్ కూల్చివేతకు బాంబు అమర్చినట్టు చెప్పడంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు.టవర్, పరిసర ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకుని.. సందర్శకులను బయటకు పంపారు. బాంబు స్క్వాడ్, జాగిలాలతో గాలింపు చేపట్టారు. ఎటువంటి అనుమానిత వస్తువుల లభ్యం కాకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. ఆకతాయిలు చేసిన పనిగా గుర్తించారు. దీనిపై కేసు నమోదుచేసిన పోలీసులు... ఫోన్ చేసిన ఆకతాయి గురించి ఆరా తీస్తున్నారు. ఇక, 330 మీటర్లు ఉన్న ఎత్తైన ఈ ప్రపంచ ప్రఖ్యాత కట్టడాన్ని 1887 జనవరిలో చేపట్టగా.. 1889లో మార్చి 31న పూర్తయింది. ఈ టవర్‌ను చూసేందుకు ప్రపంచవ్యాప్తంగా ఏటా లక్షల సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. గతేడాది 62 లక్షలకు పైగా పర్యాటకులు వచ్చినట్టు అధికారులు తెలిపారు.

## హిమాచల్‌లో కుంభవృష్టి.. సమ్మర్ హిల్ ప్రాంతంలో మరోసారి విరిగిపడ్డ కొండచరియలు



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 16: హిమాచల్ ప్రదేశ్ రాజధాని సిమ్లా లో మరోసారి భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. సోమవారం నాడు సిమ్లాలోని సమ్మర్ హిల్ ప్రాంతం లో శివ్ మందిర్‌పై కొండచరియలు విరిగిపడి సుమారు 21 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ ప్రాంతంలో ఇప్పటికీ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం మరోసారి అక్కడ భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. అయితే ఈ ఘటనలో ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు ఇక రాబోయే రెండు రోజుల్లో హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు ఆగస్టు 19వ తేదీ వరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మరోవైపు భారీ వర్షాల నేపథ్యంలో నేడు కూడా ఆ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు.

## విహారయాత్రలో విషాదం.. చెరువులో మునిగి.. అనంతలోకాలకురి



ఇయ్యాల్టి న్యూస్, మధ్య ప్రదేశ్ వెబ్ డెస్క్, ఆగస్టు 16: మధ్యప్రదేశ్‌లోని దేవాస్ జిల్లాలో ఓ విహారయాత్రలో విషాదం చోటుచేసుకుంది. చెరువులో స్నానం చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు మునిగి మరణించారని పోలీసులు తెలిపారు. ఈ సంఘటన మంగళవారం ఆగస్టు 15న సాయంత్రం జిల్లా కేంద్రానికి 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉదయ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిక్నిక్ స్పాట్ అయిన భైరవ్ కుండ్ వద్ద జరిగిందని చెప్పారు.ఇండోర్‌కు చెందిన 14 మంది యువకులు భైరవ్ కుండ్ వద్ద విహారయాత్రకు వెళ్లారని ఉదయ్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ అజయ్ గుర్జార్ తెలిపారు. స్నానం చేస్తుండగా వారిలో ఒకరు నీటిలో మునిగిపోగా, మరో ఇద్దరు రక్షించేందుకు ప్రయత్నించారన్నారు. అలా ఆ ముగ్గురు వ్యక్తులు నీటిలో మునిగిపోయారని, మృతులు 28 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు గలవారని తెలిపారు. మంగళవారం రాత్రి చీకటి పడడంతో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించలేకపోయామని అధికారులు వివరించారు.స్టేట్ డిజాస్టర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ ఫోర్స్ బృందం మరుసటి రోజు ఉదయం సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించింది, ఆ తర్వాత ముగ్గురి మృతదేహాలను వెలికితీసిందని అధికారులు తెలిపారు.

## చికెన్ ఆర్డర్ చేస్తే ఎలుక కూర వడ్డించిన రెస్టారెంట్..!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 16: మీరు చికెన్ ఆర్డర్ చేస్తే ఎలుక మాంసాన్ని ఇచ్చే రెస్టారెంట్ ఒకటి ఉందని మీకు తెలుసా..? అవును, సాధారణంగా హెూటళ్లలో కొన్నిసార్లు ఆహార సరఫరాలో తేడా వస్తుంది. అప్పుడప్పుడు పొరపాటున.. మనం అడిగిన దానికి భిన్నంగా మరో ఆహారాన్ని సప్లై చేస్తుంటారు హెూటల్ సిబ్బంది. మనకు సప్లై చేసే ఫుడ్‌లో కొన్నిసార్లు పురుగులు, బొద్దింకలు, బల్లి తదితరాలు కూడా కనిపిస్తుంటాయి. అలాంటి ఘటనలు ఎదురైనప్పుడు కస్టమర్లు కంగుతిన్న వార్తలు కూడా అనేకం చూశాం. చికెన్ లేదా మటన్ మీల్స్‌లో ఇతర మాంసాలను కలుపుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే ముంబైలోని ఓ ప్రతిష్టాత్మక రెస్టారెంట్‌లో చికెన్ ఆర్డర్ చేసిన వినియోగదారుడికి ఎలుక మాంసం సరఫరా చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వాణిజ్య నగరమైన ముంబైలోని ఓ రెస్టారెంట్‌లో ఫ్యామిలీతో కలిసి పార్టీకి వెళ్లిన కస్టమర్ ఒకరు థాలీ, చికెన్ ఆర్డర్ చేశాడు.. అయితే రెస్టారెంట్ సిబ్బంది అతనికి చికెన్ కు బదులు ఎలుక మాంసాన్ని సరఫరా చేశారు. చికెన్‌లో కనిపించిన ఎలుకను చూసి కస్టమర్ కంగుతిన్నాడు. ఆ తర్వాత ఏం జరిగిందంటే..ముంబైలోని బాంద్రా ప్రాంతం పాలి హిల్‌లోని ప్రముఖ రెస్టారెంట్‌లో ఈ ఘటన జరిగింది. దీనిపై అనురాగ్ సింగ్ అనే కస్టమర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తను తన ఫ్యామిలీతో కలిసి హెూటల్ కి వచ్చానని బ్రెడ్‌తో చికెన్, మటన్ థాలీ ప్లేటర్ ఆర్డర్ చేసినట్టుగా చెప్పాడు. అయితే, తనకు సప్లై చేసిన ఫుడ్ లో చికెన్‌తో పాటు అనుమానాస్పద మాంసం ముక్క కూడా కనిపించిందని చెప్పాడు. అదేంటని చూడగా.. చనిపోయిన ఎలుక అని తెలిసింది. దాంతో సదరు బాధితుడు ఒక్కసారిగా షాక్ కు గురయ్యాడు. తినే ఆహారంలో చనిపోయిన ఎలుకను గుర్తించిన అతడు వెంటనే హెూటల్ పై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు హెూటల్ మేనేజర్, చెఫ్, సప్లై చేసిన వారిపై కేసు నమోదు చేశారు. రెస్టారెంట్ మేనేజర్, చెఫ్ తమకు వడ్డించిన చికెన్ డిష్‌లో చనిపోయిన ఎలుకను కూడా వడ్డించారని కస్టమర్ ఆరోపించారు. పోలీసులు సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న బీజేపీ.. ఇయ్యాల కీలక భేటీ..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 16: ఈ ఏడాది చివర్లో జరగనున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ ఇప్పటి నుంచే కసరత్తు మొదలుపెట్టింది. అభ్యర్థుల ఎంపిక, విధివిధానాలపై తుది నిర్ణయం తీసుకునే బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ ఈ సాయంత్రం ఢిల్లీలో సమావేశమవుతోంది. సాధారణంగా ఈ కమిటీ ఎన్నికల తేదీ ప్రకటించిన తర్వాత సమావేశమై అభ్యర్థులను ఎంపిక చేస్తుంది. కాని, ఈసారి ఎన్నికలకు సంబంధించి ఎటువంటి ప్రకటన రాకముందే ఈ కమిటీ సమావేశమవుతుండటం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించకుంది. ఇలా ముందస్తుగా సమావేశం కావడం బహుశా ఇదే మొదటిసారి.బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో సీఈసీలో సభ్యులైన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర సభ్యులందరూ పాల్గొంటారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వీడీ శర్మ, ఛత్తీస్‌గఢ్ బీజేపీ అధ్యక్షుడు అరుణ్ సావో ఆ రాష్ట్రానికి చెందిన ఇతర కీలక నేతలు కూడా ఈ సమావేశానికి హాజరుకానున్నారు. సీఈసీలో మొత్తం 15 మంది సభ్యులున్నారు. అందరూ నేటి సమావేశానికి హాజరుకానున్నారు.బలహీనంగా ఉన్న స్థానాలు గుర్తించడం, అక్కడ బలమైన అభ్యర్థులను నిలపడం వంటి కీలక అంశాలపై సీఈసీలో మేధోమధనం జరుగుతుందని బీజేపీ వర్గాలు తెలిపాయి. అధిక దృష్టి పెట్టాల్సిన స్థానాలను ఇప్పటికే బీజేపీ నాయకత్వం గుర్తించినట్టు సమాచారం. మధ్యప్రదేస్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌కు సంబంధించిన కొన్ని స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం కనిపిస్తోంది. ఎన్నికలకు సంబంధించిన ప్రచార వ్యూహం, అభ్యర్థుల ఎంపిక అంతా ఈ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ కనుసన్నల్లోనే జరుగుతుంది.ఈ ఏడాది చివరిలోపు అంటే నవంబర్–డిసెంబర్‌లో ఐదు రాష్ట్రాలు %--% రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మిజోరం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయ్. ఈ ఐదు రాష్ట్రాల్లో కేవలం మధ్యప్రదేశ్‌లో మాత్రమే బీజేపీ అధికారంలో ఉంది. మిజోరంలో మిత్ర పక్షం మిజో నేషనల్ ఫ్రంట్ %--% ఎంఎన్ఎఫ్ అధికారంలో ఉన్నా మణిపూర్ సంక్షోభం తర్వాత ఆ పార్టీతో బీజేపీ సంబంధాలు కొంత దెబ్బతిన్నాయి. వచ్చే ఏడాది ఏప్రిల్–మేలో జరిగే లోక్‌సభ ఎన్నికలకు ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికలు సెమిఫైనల్‌గా రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి.

## కేజ్రీవాల్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పిన మోదీ

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , ఆగస్టు 16: ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ జన్మదినం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కేజ్రీవాల్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కేజ్రీవాల్ ఈ రోజు 55వ పడిలో అడుగు పెడుతున్నారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ మోదీ ట్వీట్ చేశారు. 'ఢిల్లీ సీఎం శ్రీ అరవింద్ కేజ్రీవాల్ గారికి జన్మదిన శుభాకాంక్షలు. మీరు దీర్ఘాయిష్షుతో, సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను' అని పేర్కొన్నారు.కాగా, ఇటీవల ఢిల్లీ సర్వీసెస్ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన సందర్భంగా బీజేపీపై ఆప్ తీవ్ర విమర్శలు చేసింది. ప్రతిపక్ష పార్టీలు కూడా వ్యతిరేకించినప్పటికీ ఉభయ సభలు ఆమోదించిన ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు.



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## పోరగాళ్లకు కునుకు లేకుండా ...జబర్దస్త్ పిల్ల.. వైరల్ అవుతున్న వర్ష లేటెస్ట్ పిక్స్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 16:
జబర్దస్త్ వర్ష గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. ఈ ముద్దుగుమ్మ పేరు ప్రస్తుతం సోషల్ మీడియాలో మారుమోగిపోతుంది. 'జబర్దస్త్' కామెడీ షోతో బుల్లి తెర పై మంచి క్రేజ్ సంపాదించుకుంది ఈ ముద్దగుమ్మ. వర్ష సీరియల్ నటిగా తన కెరీర్ మొదలుపెట్టింది. అయితే అక్కడ వర్షకు పెద్ద గుర్తింపు రాలేదు. ఆ తరువాత జబర్దస్త్ కామెడీ షో లోకి ఎంట్రీ ఇచ్చి తనదైన శైలి లో పెరఫామెన్స్ చేసి అందరిని ఆకట్టుకుంది. ఈ కామెడీ షో తో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది వర్ష. జబర్దస్త్ ప్రేక్షకులకు వర్ష గ్లామర్ మరియు కామెడీ టైమింగ్ తెగ ఆకట్టుకున్నాయి.తాజాగా క్యూట్ ఫోజులిచ్చి దిగిన పిక్స్ నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి. కుర్రకారు క్రేజీ కామెంట్స్ తో ఫోటోస్ మరింత ట్రెండ్ అయ్యేలా చేస్తున్నారు.





## నడుముపై టాటూతో టెమ్ట్ చేస్తూ .. ప్రియా రచ్చ



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 16: పోరగాళ్ల ను కునుకు లేకుండా చేస్తోంది తెలుగు పిల్ల.. హుషారు పిల్ల ప్రియా వడ్లమాని. అదిరిపోయే అందాలు ప్రదర్శిస్తూ..సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. రీసెంట్ గా ఆమె నడుము అందాలు చూపిస్తూ.. నడుముపై సెక్సీ టాటూను చూపిస్తూ.. టైట్ టీషర్ట్ లో... ఎద అందాలు ఆరబోస్తూ.. రకరకాల యాంగిల్స్ లో గ్లామరెస్ ఫోటోలతో.. చెమటలు పట్టిస్తోంది బ్యూటీ. ప్రస్తుతం చేతిలో పెద్దగా సినిమాలు లేకపోయినా.. సోషల్ మీడియా ఫాలోయింగ్ లో మాత్రం ఏమాత్రం తగ్గడంలేదు ప్రియా వడ్లమాని. నెట్టింట పోటీ ఇస్తోంది.

## 'బ్రో'తో రూ. 30 కోట్లు, 'భోళా'తో రూ. 50 కోట్లు?.. నిర్మాతలను నష్టపర్చిన భారీ చిత్రాలు




ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 16: ప్రస్తుతం ఆడియెన్స్ మైండ్ సెట్ మారిపోయింది. స్టార్ హీరోల సినిమాలైనా సరే నచ్చకపోతే నిర్దాక్షిణ్యంగా వదిలేస్తున్నారు. థియేటర్లకు రావడం లేదు. ఆ సినిమాను చూడటం లేదు. వచ్చింది మెగాస్టార్ చిరంజీవి సినిమా అయినా శ్రీ విష్ణు సినిమా అయినా సరే.. నచ్చితేనే వాటిని చూస్తున్నారు. పెద్ద సినిమాలు, పెద్ద బడ్జెట్ చిత్రాలు.. స్టార్ కాస్టింగ్ అన్న విషయాలను ప్రేక్షకులను చూడటం లేదు. సినిమా బాగుందా? కంటెంట్ నచ్చిందా? ఎంటర్టైన్ చేస్తుందా? లేదా? అన్నదే చూస్తున్నారు.అందుకే చిన్న సినిమా అయినా కూడా సామజవరగమన పెద్ద హిట్టుగా నిలిచింది. బేబి సినిమా సైతం చాలా చిన్న చిత్రంగా థియేటర్లోకి వచ్చింది.. బాక్సాఫీస్ వద్ద పెద్ద విజయాన్ని సాధించింది. ఈ రెండు సినిమాలు కూడా నిర్మాతలకు భారీ లాభాలను తీసుకొచ్చాయి. లాభాలను తీసుకొచ్చిన విషయంలో ఇవి పెద్ద హీరోల సినిమా కంటే వంద రెట్లు బెటర్ అని నిరూపించాయి. ఇక ఇలాంటి ట్రెండ్ నడుస్తున్న తరుణంలోనే పవన్ కళ్యాణ్ బ్రో, చిరంజీవి భోళా శంకర్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా పడ్డాయి.చిరంజీవి మెహర్ రమేష్ కాంబోలో వచ్చిన భోళా శంకర్ సినిమాకు ఎలాంటి టాక్ వచ్చిందో.. ఎలాంటి కలెక్షన్లు వస్తున్నాయో అందరికీ తెలిసిందే. మొదటి రెండు మూడు రోజుల్లోనే కోట్లలో షేర్ వచ్చింది. ఆ తరువాత అది లక్షలకు పడిపోయింది. ఇప్పుడు ఈ సినిమా 50 కోట్లకు పైగా నష్టాలను తెచ్చి పెట్టేలా ఉందని ట్రేడ్ లెక్కలు చెబుతున్నాయి. ఈ మూవీని 79 కోట్లకు అమ్మితే.. 80 కోట్ల టార్గెట్‌తో బరిలోకి దిగిందట. ఇప్పటి వరకు కనీసం ముప్పై కోట్ల షేర్ కూడా రాబట్టలేకపోయిందని సమాచారం.బ్రో సినిమాకు ఈ 19 రోజుల్లో 97 కోట్ల బిజినెస్ చేస్తే.. ఇప్పటి వరకు 67 కోట్ల షేర్ వచ్చిందట. ఇంకా ముప్పై కోట్లు రాబడితే గానీ బ్రేక్ ఈవెన్ అవ్వదని సమాచారం. అంటే ఈ లెక్కన ముప్పై కోట్ల వరకు లాస్ వచ్చేలా ఉందని సమాచారం. అసలే థియేటర్లో ఇప్పుడు జైలర్ సినిమా దుమ్ములేపేస్తోంది. బ్రో, భోళా శంకర్ థియేటర్లు దాదాపు ఖాళీగానే కనిపిస్తున్నాయట.

## పూజాహెగ్డేకు ఎంతకష్టమొచ్చిందట .ఇక రొమాన్స్‌కు సై అంటున్న బుట్టబొమ్మ



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 16: ఇండస్ట్రీలో హీరోయిన్లకు గోల్డెన్ టైమ్ కొన్ని రోజుల వరకే ఉంటుంది.. ఆ తర్వాత ఎంత పెద్ద హీరోయిన్‌కైనా ఛాన్సులు తగ్గడం సహజం. ఇప్పుడు పూజా హెగ్డే విషయంలోనూ ఇదే జరుగుతుందా..? మొన్నటి వరకు టాప్ హీరోలతో జోడీ కట్టిన ఈ భామ.. తాజాగా ఓ మెట్టు దిగుతున్నారు. టైర్ 2 హీరోలతో రొమాన్స్‌కు సై అంటున్నారు. ఈ లెక్కన రకుల్, తమన్నా రూట్‌లోనే పూజా కూడా వెళ్తున్నారా..?. కెరీర్ కూడా ఎప్పుడూ ఒకేలా ఉంటే బాగుంటుంది కానీ అలా ఉండటానికి అది సినిమా కాదు కదా..! ఎంత పెద్ద హీరోయిన్ కెరీర్‌కైనా ఏదో ఓ టైమ్‌లో ఎక్స్‌పైరీ డేట్ అయితే తప్పదు. తాజాగా పూజా హెగ్డే విషయంలోనూ ఇదే జరుగుతుంది. టాప్ హీరోలందరితోనూ జోడీ కట్టిన ఈ బ్యూటీ.. ఇప్పుడు టైర్ 2 హీరోల వైపు చూస్తున్నారు. ఆమెతో నటించడానికి మీడియం రేంజ్ హీరోలు సైతం సై అంటున్నారు. టాప్ లీగ్‌లోకి ఎంట్రీ ఇచ్చాక.. మహేష్, ప్రభాస్, ఎన్టీఆర్, చరణ్, బన్నీ అంటూ అంతా స్టార్స్‌తోనే జోడీ కట్టారు పూజా. వాళ్ల నుంచి అవకాశాలు మొండికేయడంతో నెక్ట్స్ లిస్టులో ఉన్న రవితేజ, నితిన్, సాయి ధరమ్ తేజ్ లాంటి హీరోల నుంచి పూజాకు అప్పుడే ఆఫర్స్ మొదలైపోయాయి. రవితేజ, గోపీచంద్ మలినేని సినిమాలో పూజాకే ఆఫర్ వచ్చినట్లు తెలుస్తుంది. గతంలో రకుల్, తమన్నా కూడా ఇదే రూట్ ఫాలో అయ్యారు. కెరీర్ మొదట్లో చిన్న హీరోలతో నటించిన తమన్నా, రకుల్.. స్టార్ డమ్ వచ్చాక పూర్తిగా స్టార్ హీరోలకే పరిమితం అయిపోయారు. మళ్లీ ఆఫర్స్ తగ్గాక.. సందీప్ కిషన్, గోపీచంద్, నితిన్, సత్యదేవ్ లాంటి హీరోలతో రొమాన్స్ చేసారు తమన్నా. అలాగే రకుల్ ప్రీత్ సింగ్ సైతం టాప్ స్టార్స్ అందరితోనూ నటించాకే.. వైష్ణవ్ తేజ్, సాయి ధరమ్ తేజ్, బెల్లంకొండ శ్రీనివాస్ లాంటి హీరోలతో జోడీ కట్టారు. పూజాకు ఈ టైమ్ మొదలైందిప్పుడు.పూజాహెగ్డే వరుసగా ఫ్లాప్స్ అందుకోవడంతో ఆమె ఫ్యాన్స్ నిరాశను వ్యక్తం చేస్తున్నారు..

## భూమి పెడ్నేకర్ కవ్వింపు ...అణుబాంబులా అందాలతో టెంప్టింగ్ ఫోజులు




ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 16: బాలీవుడ్ లో ఉన్న బోల్డ్ హీరోయిన్స్ లో భూమి పెడ్నేకర్ ఒకరు. 2015లో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన భూమి పెడ్నేకర్ క్రేజీ నటిగా దూసుకుపోతోంది. టాయిలెట్ ఏక్ ప్రేమ్ కథ, శుభ మంగళ్ సావధాన్, బదాయి హెూ లాంటి చిత్రాలు భూమి పెడ్నేకర్ కి మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. మనసులో ఉన్నది నిర్మొహమాటంగా చెప్పే హీరోయిన్ భూమి పెడ్నేకర్. చిత్ర పరిశ్రమలో మహిళా నటుల సమస్యల గురించి భూమి పెడ్నేకర్ తరచుగా మాట్లాడుతూ ఉంటుంది. తన పాత్రలు బోల్డ్ గా ఉన్నప్పటికీ వైవిధ్యం ఉండాలని భవిస్తుంది ఈ భామ. భూమి పెడ్నేకర్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. సోషల్ మీడియాలో భూమి పెడ్నేకర్ గ్లామర్ హీట్ రోజు రోజుకూ పెరుగుతోంది. ఆమె ఇన్స్టాగ్రామ్ ఖాతాని పరిశీలిస్తే ఆ విషయం అర్థం అవుతుంది. తాజాగా భూమి పెడ్నేకర్ నడుము, నాభి అందాలు చూపిస్తూ మంటలు పెట్టే ఫోజులు ఇచ్చింది. థైస్ తో కూడా ఊరిస్తూ భూమి పెడ్నేకర్ ఫోజులు ఇస్తోంది. వివిధ కాస్ట్యూమ్స్ లో భూమి పెడ్నేకర్ ఇచ్చిన ఫోజులు అరాచకం అనిపిస్తున్నాయి. గ్లామర్ ప్రియులు మాత్రం భూమి అందాలని ఆస్వాదిస్తూ మైకంలో మునిగిపోతున్నారు. భూమి పెడ్నేకర్ సోషల్ మీడియాలో గ్లామర్ ఐకాన్. భూమి పెడ్నేకర్ షేర్ చేసిన ఈ ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## రామ్ గోపాల్ వర్మ వ్యూహంపై పేలుతున్న పంచులు.. కారణం ఇదే





ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 16: నీ వస్త్రాలంకరణపై పెట్టిన శ్రద్ధ.. కాస్తైనా పాటపై పెట్టాలంటున్నాన్నేను.. అంటూ కింగ్ సినిమాలో బ్రహ్మానందం చెప్పిన డైలాగ్ గుర్తుంది కదా.. అయినా మరిచిపోయే డైలాగా చెప్పండి అది..? ఇప్పుడు రామ్ గోపాల్ వర్మకు కూడా ఇదే వర్తిస్తుంది. నీ టీజర్స్, ట్రైలర్స్‌పై పెట్టిన శ్రద్ధ కాస్తైనా కంటెంట్ మీద పెట్టావా అనే పంచులు పేలుతున్నాయిప్పుడు. అయినా ఇప్పటికిప్పుడు వర్మ ఎందుకు టార్గెట్ అయ్యాడబ్బా..?అంతా నా యిష్టం అంటూ సాగే సాంగ్ అనవసరంగా అప్పట్లో నాగబాబుకు పడింది కానీ దీని హెూల్ అండ్ సోల్ రైట్స్ అన్నీ రామ్ గోపాల్ వర్మ పేరు మీదే ఉంటాయేమో..? ఎందుకంటే ఎప్పుడెలా ఉంటారో.. ఎప్పుడెలా మారిపోతారో.. ఎప్పుడెలాంటి సినిమాలు చేస్తారో ఆయనకు కూడా తెలియదు. ఆయన పెగ్ వేసినంత ఈజీగా.. సినిమాలు తీస్తుంటారు. అందులో మ్యాటర్ ఉన్నా లేకపోయినా కాంట్రవర్సీ ఉండేలా చూసుకుంటారు.ఎలక్షన్స్ వచ్చాయంటే రాజకీయ నాయకుల కంటే ఎక్కువగా పండగ చేసుకుంటారు వర్మ. గత ఎన్నికల టైమ్‌లో అమ్మరాజ్యంలో కడపబిడ్డలు, పవర్ స్టార్, లక్ష్మీస్ ఎన్టీఆర్ అంటూ చాలా సినిమాలు చేసారు. టీజర్, ట్రైలర్స్‌లో మాత్రం కాంట్రవర్సీ చూపిస్తారు.. కానీ లోపల మాత్రం ఏముండదు.. అందుకే పబ్లిసిటీ పీక్స్.. మ్యాటర్ వీక్ అంటూ వర్మ సినిమాలపై సెటైర్లు కూడా పేలుతుంటాయి. తాజాగా వ్యూహం సినిమా చేస్తున్నారు వర్మ. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఏర్పడ్డ పరిస్థితుల నేపథ్యంలో పూర్తిగా వైఎస్ జగన్‌కు అనుకూలంగానే ఈ చిత్రం వస్తుంది. తాజాగా వ్యూహం రెండో టీజర్ విడుదలైంది. అనుకున్నట్లుగానే ఇందులోనూ ఎక్కువగా వివాదాలే కనిపిస్తున్నాయి. కానీ రేపు సినిమాలోనూ ఇంత మ్యాటర్ ఉంటుందా లేదంటే ట్రైలర్స్ వరకే దాన్ని పరిమితం చేస్తారా అనేది చూడాలిక.వరుస ట్వీట్స్ తో సోషల్ మీడియాను షేక్ చేసున్నారు ఆర్జీవీ. తన సినిమాను సోషల్ మీడియాలో గట్టిగానే ప్రమోట్ చేసుకుంటున్నారు వర్మ.వ్యూహం సినిమా టీజర్స్ పై ఒకొక్కరు ఒకొక్కలా స్పందిస్తున్నారు. కొందరు మెచ్చుకుంటుంటే.. మరికొందరు గుప్పిస్తున్నారు. కానీ వర్మ మాత్రం అవేమి పట్టించుకోవడం లేదు..

## చెన్ లో అరియానా గ్లోరీ థైస్ షో.. 'అర్జున్ రెడ్డి సీన్' అంటూ నెటిజన్ల క్రేజీ కామెంట్లు



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 16: యాంకర్ గా కెరీర్ ను ప్రారంభించిన యంగ్ బ్యూటీ అరియానా గ్లోరీ ప్రస్తుతం సెలబ్రెటీగా సందడి చేస్తోంది. సెన్సేషనల్ డైరెక్టర్ ఆర్జీవీ ఇంటర్వ్యూ తర్వాత ఈ ముద్దుగుమ్మ ఫేట్ మారిన విషయం తెలిసిందే. 'బిగ్ బాస్' తెలుగులో సీజన్ 3 మరియు 5తో సందడి చేసింది. దీంతో టీవీ ఆడియెన్స్ కూ మరింతగా దగ్గరైంది. హౌజ్ లోనూ అరియానా తోటీ కంటెస్టెంట్లకు గట్టి పోటీనిచ్చింది. ప్రతి టాస్క్ లో తనదైన శైలిని చూపి ఆడియెన్స్ ను ఆకట్టుకుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో దుమ్ములేపుతోంది. ఇంటర్నెట్ లో ఫ్యాన్ ఫాలోయింగ్ సాధించడమే లక్ష్యంగా క్రేజీగా పోస్టులు పెడుతూ వస్తోంది. మరోవైపు గ్లామర్ మెరుపులు మెరిపిస్తూ నెటిజన్లను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

## ఆ సూపర్ హిట్ సినిమాల రికార్డును బీట్ చేసిన రజినీకాంత్ జైలర్



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 16: పిల్లలురా మీరు.. వెళ్లండి.. పక్కకెళ్లి ఆడుకోండి.. అదేదో సినిమాలో ఎమ్మెస్ నారాయణ చెప్పిన ఈ డైలాగ్ రజినీకాంత్‌కు బాగా సెట్ అవుతుందిప్పుడు. ఇండస్ట్రీ హిట్ కొట్టడానికి ఒక్కో హీరో తరాల పాటు వెయిట్ చేస్తుంటే.. మంచి నీళ్లు తాగినంత ఈజీగా.. చెప్పులేసుకున్నంత సులభంగా వచ్చి అలా రికార్డులు పట్టుకెళ్లిపోతున్నారు సూపర్ స్టార్. తాజాగా జైలర్‌తోనూ చెడుగుడు ఆడుకుంటున్నారీయన. సీనియర్స్ ఫామ్‌లోకి వస్తే.. మ్యాటర్ మామూలుగా ఉండదు. ఇండస్ట్రీ రికార్డులను మడతబెట్టి తీసుకెళ్లిపోవడమే..! తమిళ ఇండస్ట్రీలో ఇదే జరుగుతుందిప్పుడు. రెండేళ్లుగా అక్కడ సీనియర్స్ మామూలుగా రెచ్చిపోవడం లేదు.. కొన్నేళ్లుగా జోరు మీదున్న జూనియర్స్‌ను పక్కన కూర్చోబెట్టేసారు. అటు కమల్.. ఇటు మణిరత్నం.. మరోవైపు రజినీ.. ఇలా అంతా మూకుమ్మడిగా దాడి మొదలుపెట్టారు.చాలాఏళ్ళ తర్వాత గతేడాది విక్రమ్ సినిమాతో ఫామ్‌లోకి వచ్చారు కమల్ హాసన్. అప్పటి వరకు బాహుబలి 2 పేరు మీదున్న ఇండస్ట్రీ రికార్డులను తనపేర రాసుకున్నారీయన. అంతలోనే పొన్నియన్ సెల్వన్ 1తో మణిరత్నం విక్రమ్ రికార్డులన్నీ లాగేసుకున్నారు. తమిళ్ వర్షన్ వరకు పొన్నియన్ సెల్వన్ అగ్రస్థానంలో ఉంది. ఇప్పుడు దాన్ని జైలర్ చాలా సునాయాసంగా దాటేసేలా కనిపిస్తున్నాడు.జైలర్ 5 రోజుల్లోనే 380 కోట్లకు పైగా వసూలు చేసింది.. కేవలం తమిళ వర్షన్ చూసుకున్నా.. మరో మూడు రోజుల్లో 1 రికార్డులు ఎగిరిపోవడం ఖాయం. తమిళంలో అన్ని భాషలు కలిపితే 2.0 ఇప్పటికీ 670 కోట్లతో ఇండస్ట్రీ హిట్‌గా ఉంది. అయితే అక్షయ్ కుమార్ కారణంగా దానికి బాలీవుడ్ కలెక్షన్స్ హెల్ప్ అయ్యాయి. కానీ తమిళంలో 2.0 వెనకబడింది. 2.0కు ముందు దళపతి, నరసింహా, చంద్రముఖి, శివాజీ, రోబో, కబాలి రూపంలో ఇండస్ట్రీ హిట్స్ ఇచ్చారు రజినీకాంత్. తాజాగా జైలర్‌తో మరోసారి అదే సీన్ రిపీట్ చేస్తున్నారు. కమల్ ఇండస్ట్రీ హిట్ కొట్టడానికి 23 ఏళ్లు పడితే.. రజినీకి జస్ట్ ఒక్క ఏడాది పట్టిందంతే. అది కూడా వారం లోపే విక్రమ్, 1 రికార్డుల్ని తుడిచేసారు. మొత్తానికి కోలీవుడ్‌కు రెండేళ్లలో 3 ఇండస్ట్రీ హిట్స్ వచ్చాయి.

## స్టేజ్‌పై షర్ట్ విప్పేసిన విజయ్ దేవరకొండ.. సమంతతో రొమాంటిక్ డాన్స్




ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 16: 'ఖుషి' మ్యూజికల్ కాన్సెర్ట్ వేదికపై విజయ్ దేవరకొండ , సమంత కలిసి చేసిన రొమాంటిక్ డాన్స్ ఇప్పుడు సోషల్ మీడియాను ఊపేస్తోంది. విజయ్ దేవరకొండ బ్లేజర్ తీసేసి మరీ బనియన్‌లో డాన్స్ చేశారు.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838